సూర్య
నేటి దినపత్రిక
17వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,21 మార్చి 2024



## డొమెస్టిక్ సిలిండర్ల వినియోగంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** డొమెస్టిక్( గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని విజిలెన్స్, ఎంఫోర్స్మెంట్ అధికారి కే ఎస్ ఎస్ వి సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం పట్టణములోని నారాయణపురం కాలనీలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం పట్టణములోని నారాయణపురం కాలనీలో గల "రుచి కర్రీ పాయింట్ & కేటరింగ్" నందు డొమెస్టిక్ (గృహ) సిలిండర్లను వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుచున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా సదరు రుచి కర్రీ పాయింట్ నందు 05 డొమెస్టిక్ (గృహ) సిలిండర్లు గుర్తించటమైనదని పేర్కొన్నారు. సదరు డొమెస్టిక్(గృహ) సిలిండర్లను వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా సి.ఎస్.డి.టి, రాజమహేంద్రవరం వారు సదరు 05 డొమెస్టిక్ (గృహ) సిలిండర్లును స్వాధీనపర్చుకొని రుచి కర్రీ పాయింట్ & కేటరింగ్ ఓనర్ ఎన్. సుబ్బలక్ష్మి పై సరఫరా & పంపిణీ నియంత్రణ ఆర్డర్ 2000 క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. రీజనల్ విజిలెన్స్ &ఎన్ఫోర్స్మెంట్ రాజమండ్రి పరిధిలో గృహ అవసరాల ( డొమెస్టిక్) సిలిండర్ల వినియోగంలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారి శ్రీనివాసరెడ్డి మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు

### రాజకీయ పార్టీలు, పోటీలలో నిలిచే అభ్యర్ధులు

# సువిధా పోర్టల్ అనుమతులు పొందాలి




- -కలెక్టరేట్ సువిధ, నామినేషన్లను కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు
- -గోడలపై ఎటువంటి ఎన్నికల ప్రచార రాతలు రాయకూడదు
- -ఎన్నికల ప్రవర్తన నియమావళి అత్యంత కీలకం
- -రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం
- -పెద్ద పెద్ద హోర్డింగ్స్ ఏర్పాటు చెయ్యరాదు... అటువంటి సందర్భంలో స్థానిక సంస్థల చట్టం మేరకు అనుమతులు తప్పనిసరి
- -కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత

**రాజమహేంద్రవరం రూరల్ , మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు పూర్తి స్థాయిలో అనుమతులను అనుసరించి ప్రచారం చేపట్టాలని, అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియాలో ఇచ్చే ప్రచారము కోసం అనుమతులు తప్పనిసరి అని కలక్టర్/ జిల్లా ఎన్నికల అధికారి డా కె.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో డీ ఆర్వో జీ. నరసింహులు, రాజమండ్రీ పార్లమెంటు ఏఆర్వో ఆర్. కృష్ణ నాయక్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన దృష్ట్యా ఫారం 7 , 8 స్వీకరించడం నిలుపుదల చేశామని, నామినేషన్లు స్వీకరించే చివరి రోజు వరకు అనగా 25.4.24 వరకు ఫారం 6 ను స్వీకరిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ నోటిఫికేషన్ ఏప్రియల్ 18నజారీ చెయ్యడం జరుగుతుందనీ, 25 వరకు నామినేషన్లను స్వీకరించనున్నామన్నారు. ఏప్రియల్ 26 న నామినేషన్లను స్క్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ గడువు ఏప్రిల్ 29 తో ముగుస్తుందని తెలియ చేశారు. మే 13 న ఎన్నికలు, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహించి, జూన్ 6 వ తేదీతో ఎన్నికలను పూర్తి చేసే తేదీ గా తెలియ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అత్యంత కీలకం, ఎం సీ ఎం సి అమలు చేయడం కోసం జాతీయ, రాష్ట్ర గుర్తింపు పొందిన 7 పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయి లో స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. రాజమండ్రీ పార్లమెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్. కృష్ణా నాయక్ ఓటరు జాబితా, పెండింగు ఫారం లు, ఎమ్ సీ ఎమ్ సి నియమాలకు చెందినా డాక్యుమెంట్ల ను అందచేశారు . అనంతరము సువిధ యాప్ పనితీరు, అనుమతుల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సువిధా పోర్టల్ లో ఎన్నికల కమిషన్ కు రాజకీయ పార్టీలు, ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థి వివిధ అనుమతుల కోసం ఈసిఐ "సువిధ" యాప్ రూపొందించడం జరిగిందని సంభందిత అనుమతులు కోసం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని , అనంతరం సంతకం చేసిన పత్రాలను సంభందిత రిటర్నింగ్ అధికారికి అందచేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలోనే జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, కేఆర్ఆర్‌సి ఎస్‌డిడిఆర్. కృష్ణ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నలబాటి రమేష్ (శ్యామ్) , బిజేపి పి వి లక్ష్మీ , సీపీఐ (ఎమ్) ఎస్ ఎస్ మూర్తి , టిడిపి సిహెచ్. శ్రీనివాస రావు , బీఎస్పి -జీ.చిత్రసేను, ఆప్-ఎన్.సుబ్రహ్మణ్యం,వైయస్ఆర్ సీపీ - కే.రాజశేఖర్, ఎలక్షన్స్ డిటి ఎమ్. సునీల్ కుమార్, తులసి తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీతోనే

## యువత భవిష్యత్తు - కొండబాబు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** యువత భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, వైసిపి ఐదేళ్ల పాలనలో దగా పడ్డ ఆంధ్ర రాష్ట్ర యువత రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వ ఏర్పాటుకై సంసిద్ధంగా ఉన్నారని కాకినాడ సిటీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక జగన్నాధపురం కొండబాబు గారి స్వగృహం నందు 28వ డివిజన్‌కు చెందిన యువత పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కొండబాబు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మోసపూరిత మాయమాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర నిరుద్యోగ యువత మోసం చేసిందని, రాష్ట్రానికి నూతన పరిశ్రమలు తీసుకురాకుండా రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను జే ట్యాక్స్ కోసం ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా బెదిరింపులకు గురిచేసి నిరుద్యోగ యువతను మోసం చేసిందని, ఆంధ్ర రాష్ట్ర యువత ప్రభుత్వ భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అందుచేతనే ఆంధ్ర రాష్ట్ర యువత రానున్న ఎన్నికలలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాన్ని కోరుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి ఆదిత్య, నెల్లి మురళీమోహన్ కృష్ణ, రెడ్డనం దుర్గాప్రసాద్, మండపాక సాయిరాం, దాసరి బలరాం, పొన్నగంటి భాస్కరరాజు, నిమ్మకాయల శ్యాం, బంగారు ప్రశాంత్, కేదారిశెట్టి హరి ప్రశాంత్, పొన్నగంటి తేజ సాయి, తానాల ఈశ్వర్, యాళ్ల సురేంద్ర, వాసు, ఆర్.ఎన్.వి. సాయికుమార్, ప్రసాద్, కె. హరీష్, గదుల సాయిబాబా, రెడ్డనం సత్తిబాబు, నెల్లి రమణ, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ విద్యార్థుల పారిశ్రామిక పర్యటన





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం విద్యార్థులు పారిశ్రామిక పర్యటనలో భాగంగా విశాఖ ఉక్కు కర్మాగారం సందర్శించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల బీకాం విద్యార్థులు విశాఖ ఇనుము ఉక్కు కర్మగారాన్ని సందర్శించారు. ఈ కర్మాగారంలో ఉండే గణేష్ బాబు, పవన్, ఆరిఫ్ మొదలైన ట్రైనర్స్ పర్యవేక్షణలో, ప్రొడక్షన్, ఫైనాన్సు, మార్కెటింగ్ మరియు హెచ్ ఆర్ మేనేజర్లతో విద్యార్థులు మాట్లాడి అనేక విషయాలపై సందేహాలు నివృత్తి చేసుకొని అవగాహన పెంచుకున్నారు. కామర్స్ విభాగం అధ్యాపకులు పి. నరసింహారావు విద్యార్థుల పారిశ్రామిక యాత్రను పర్యవేక్షించారు. ఈ పర్యటనను అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఇలాంటి పారిశ్రామికయాత్రల వల్ల విద్యార్థులలో విజ్ఞానంతొ పాటు నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ పర్యటనను నిర్వహించిన కామర్స్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ ఆన్సర్ అలీని, విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ ఎన్ సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి అభినందించారు.

## జోరుగా వరుపుల ఎన్నికల ప్రచారం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వరుపుల సుబ్బారావు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. మండలంలోని భద్రవరం గ్రామంలో బుధవారం గడపగడపకు వైకాపా కార్యక్రమంతో పాటు ఎన్నికల ప్రచారాన్ని వరుపుల చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు వరుపులకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా వరుపుల మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల వద్దకే పాలనను జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల రూపురేఖలను పూర్తిగా మార్చిన ఘనత ఒక్క వైకాపా ప్రభుత్వాన్ని మాత్రమే ఉందన్నారు. తిరిగి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడం ద్వారా రాష్ట్రానికి మరింత మేలు చేసేందుకు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయ్యాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా ఇన్చార్జ్ ఆడపా పార్థసారథి, కోనపు రెడ్డి సుబ్బారావు, కాశెపు వీరబాబు, ఉగ్గిరాల రాంబాబు, చీమల వెంకన్న బాబు, కాకర రాంబాబు, బందీల అంక్కలు, కూనపురెడ్డి దుర్గ, అధిక సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## 10 లీటర్ల నాటు సారా స్వాధీనం- వ్యక్తి అరెస్ట్



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా అమ్ముతున్న పేరవరం గ్రామానికి చెందిన పాములు సత్తిబాబు ను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి పది లీటర్ల నాటు సారా స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి కొత్తపేట కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అధికారంతోనే రాష్ట్రాభివృద్ధి సంక్షేమం

### - విస్తృత స్థాయి సమావేశంలో కొండబాబు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెదేపా కాకినాడ సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం నందు బుధవారం కొండబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ శ్రేణులతో తెలుగుదేశం పార్టీ కాకినాడ సిటీ నియోజకవర్గ ఎన్నికల సన్నద్ధత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధ్వంసకర, అవినీతి, అరాచక, డ్రగ్స్, గంజాయి, రౌడీ గుండాల పాలన నుండి మన కాకినాడను మనం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత నేడు కాకినాడ నగర ప్రజలకు ఎంతైనా ఉందని, అక్రమ సంపాదన కోసం కాకినాడ నగరాన్ని గంజాయి నగరంగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నారని, వైసిపి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అట్టడుగు స్థాయికి, వినాశనంలో ప్రథమ స్థాయికి చేరుకుందని, నేడు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి గెలుపు చారిత్మాక అవసరం నెలకొందని, యువత భవిష్యత్తు, నవ్యాంధ్ర పురోగతికి తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావడం చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఆవశ్యమని, రాబోయే తెలుగుదేశం జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వంలో చంద్రన్న బీమా ద్వారా ప్రతి పేదవాడికి రూ.10 లక్షలు, పెళ్లి కానుక కింద రూ.లక్ష రూపాయలు అందిండం, యువత స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేసేలా చంద్రబాబు ప్రణాళికలు రూపొందించారని, తెలుగుదేశం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటింటికెళ్లి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవశ్యకతను, తెలుగుదేశం కూటమి అందించు సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రతీ ఓటరుకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, ఎం.ఎ. తాజుద్దీన్, సీకోటి అప్పలకొండ, ఖాన్, ఎస్.కె. రహీమ్, గాది శివ, ఎం.డి. ఆన్సర్, గుజ్జు దుర్గ లక్ష్మణరావు, బంగారు సూర్యావతి సత్యనారాయణ, చొల్లంగి వీరబాబు, అంబటి చిన్న, మల్లాడి చిన్న, చింతలపూడి రవి, మీసాల సునీత, మల్లాడి గంగాధరం, అంగాడి దుర్గ, కొల్లు కుమారి, దేవు జయలక్ష్మి, రిక్కా లక్ష్మి, మూగు చిన్ని, నల్లూరి తులసి, వడిసల దాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రబీ సీజన్లో రైతు పండించిన ధాన్యాన్ని

# పారదర్శకంగా కొనుగోలు చేసేలా కార్యచరణ




- - జిల్లాలో 231 ధాన్యం కొను గోలు కేంద్రాలు ద్వారా 3.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ..
- - రబీలో పండిన ధాన్యం సేకరణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ..
- - ఏప్రియల్ ఒకటవ తేదీ నాటికి 231ఆర్బికేల సిద్దం చెయ్యాలి
- - మిల్లర్లు అధికారుల మధ్య సమన్వయం ముఖ్యం
- - కలెక్టర్ కే.మాధవీలత, జేసీ ఎన్.తేజ్ భరత్

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రస్తుత 2023-24 రబీ సీజన్లో రైతు పండించిన ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను అందించి, పండిన ధాన్యం సేకరణ కోసం 3.20 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళికను అమలు చెయ్యవలసి ఉందని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2023-24 రబీ సీజన్లో ధాన్యం సేకరణ పై రెవెన్యూ, పౌర సరఫరాల, వ్యవసాయ, సహకార , తూనికలు కొలతలు, రవాణా, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, స్టేక్ హోల్డర్స్, కాస్టోడియన్ అధికారులతో తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు చేసేలా అర్బికేల పరిధిలో ఏర్పాటు చేసే కేంద్రాలలో అన్నీ మౌలిక సదుపాయాలు అందుబాటులో తీసుకుని రావాలని స్పష్టం చేశారు. ఏప్రియల్ ఒకటవ తేదీ నాటికి 231 కోనుగోలు కేంద్రాలను సిద్దం చేసి ఆమేరకు కొనుగోళ్లు చేపట్టడం జరగాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 6 హెక్టార్ల లో కోతలు పూర్తి అవ్వటం జరిగిందనీ, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల హెచ్చరికల వల్ల ఇబ్బందులు లేవని వ్యవసాయ అధికారులు వివరించడం జరిగింది. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ కు ఖచ్చితంగా పాటించడం ముఖ్యం అన్నారు. ఇప్పటి వరకు 4 సీజన్లలో సీకరండ్స్ చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం 5 వ సీజన్ కొనుగోలుకు సంబంధించి అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల విధులు, ధాన్యం సేకరణ పనులని సమాంతరంగా నిర్వర్తించాల్సి ఉంటుందనీ స్పష్టం చేశారు. ఎన్నికల విధి నిర్వహణ చట్టబద్దత కలిగి ఉంటుందనీ , మరో పక్క రైతుల నుంచి ధాన్యం సేకరణ నిబద్దత కలిగి ఉంటుందనీ అన్నారు. మిల్లర్లు అధికారులూ మధ్య అనుసంధానం అత్యంత కీలకం అన్నారు. అనంతరం జేసీ తేజ్ భరత్ మాట్లాడుతూ జిల్లాలో ఈ 2023-24 రబీ లో 57,313 మంది రైతులు 132159 ఎకరాల వరి పంట ఈ క్రాప్ కింద నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కోసం 18 మండల స్థాయి సేకరణ కమిటి ల ద్వారా 142 మిల్లులను గుర్తించి, వాటికి కస్టోడీయన్ అధికారుల నియామకం జరిగినట్లు తెలిపారు. సేకరణ లక్ష్యాలను సాధించడం కోసం 2310 మంది హామలీలు, 355 వాహనాలను సిద్ధం చేసుకొవడం జరిగిందనీ పేర్కొన్నారు. మిల్లర్లు ద్వారా బ్యాంక్ గ్యారంటీ కి సంబంధించిన పనులన్నీ సత్వరం పూర్తి చెయ్యాలని ఆదేశించారు. కోనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలింపు ర్యండమనైజేషన్ ద్వారా చేపట్టాలన్నారు. ఏప్రియల్ ఒకటవ తేదీ నాటికి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకొవాలాన్నారు. మొబైల్ టీమ్స్ ద్వారా కొనుగోళ్ల ను పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, కొవ్వూరు సబ్ కలెక్టర్ ఆసుతోష్ శ్రీవాత్సవ, డిఎమ్ పౌర సరఫరాల శ్రీదేవి, డిఎస్ వో పి.విజయ భాస్కర్ , డి ఎవో - ఏస్. మాధవ రావు, తదితర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌ని

## మర్యాదపూర్వకంగా కలిసిన గొల్లపల్లి సూర్యారావు



**అల్లవరం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలం గోడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ని వారి స్వగృహం నందు బుధవారం రాజోలు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్య రావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు ఇరువురు దుస్సాలువులతో ఒకరినొకరు పరస్పరం సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ రాజోలు నియోజవర్గంలో మీ గెలుపు కోసం నేను సంపూర్ణంగా పనిచేస్తానని, రాజోలు సీటును నెగ్గి జగన్ కి గిఫ్ట్ గా ఇవ్వాలని తెలియజేశారు. వారి వెంట డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం కార్యదర్శి చేట్ల సత్యనారాయణ, నామవరపు హనుమంతురావు ఉన్నారు.

### వైఎస్ఆర్సిపిలోకి

## జనసేన మాజీ ఇంచార్జ్ శేషు కుమారి

-వంగా గీత ఆధ్వర్యంలో జగన్ సమక్షంలో వైసీపీలో చేరిక



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజక వర్గం నుండి 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసిన మాకినీడి శేషు కుమారి వైఎస్ఆర్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పిఠాపురం వైఎస్ఆర్సిపిఅభ్యర్థి వంగా గీత విశ్వనాథ్ ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్ రెడ్డి సమక్షంలోమరికొందరు నేతలతో కలిసివైఎస్ఆర్సిపి కండువాకప్పుకున్నారు. ఆమె పిఠాపురం నుండి 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసి 28 వేల పైచిలుకు ఓట్లను సాధించారు. ఓటమి చెందిన తరువాత కూడా జనసేన పార్టీ తరఫుననియోజకవర్గంలోపలుకార్యక్రమాలు నిర్వహించారు. ఆమెకు పిఠాపురం నియోజవర్గంలో పలువురు నాయకులు కార్యకర్తలు క్యాడర్ ఉంది. జనసేనఅధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనకు వచ్చిన సమయంలో ఆమెని ఇంచార్జిగా తప్పించి కడియం కు చెందిన టీ టైం వ్యాపారి తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కు నియోజకవర్గబాధ్యతలు అప్పగించడంతోఆమెమనస్థాపన చెందారు. అప్పటినుంచి పార్టీకిదూరంగా ఉంటున్నారు. వైఎస్ఆర్సిపి లో చేరిన సందర్భంగా ఆమె పలు వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ వచ్చి వెళ్లడం తప్ప పిఠాపురంప్రజలతో ఎటువంటి సత్సంబంధాలు లేవని, పిఠాపురం నియోజవర్గంలో పవన్‌కళ్యాణ్ ఓటమి తప్పదని అన్నారు.

## టిడిపితోనే మహిళా సంక్షేమం



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీతోనే మహిళా సంక్షేమం సాధ్యమని ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వరుపుల సత్యప్రభ పిలుపునిచ్చారు. పట్టణములోని 17వ వార్డులో మీకోసం-మీ ఇంటికి-మీ సత్యప్రభ అనే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె ఇంటింటికి తిరుగుతూ కర పత్రాలు పంచుతూ ,వారి కష్టాలు అడిగి తెలుసుకొన్నారు. పార్టీ మ్యాని ఫెస్టోలోని అంశాలు ఇంటింటికి ప్రచారం చేసారు. సత్య ప్రభ కు మహిళలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో మహిళా అభివృద్ధి జరిగిందని రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేద్దామని తద్వారా రాష్ట్ర అభివృద్ధి చేపడుద్దామని ఆమె పిలుపునిచ్చారు. జనసేన బిజెపి సహకారంతో తనను శాసన సభ్యురాలుగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో మండలఎంపీపీగొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి), కౌన్సిలర్లు మూది నారాయణస్వామి, బుదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి), ఎండగుండి నాగబాబు, వైభోగుల సుబ్బారావు, బెల్లాని శ్రీను, బుగత శ్రీను, మామిడి లలిత, షేక్ నూరి, భజంతుల మణి, ఓనంమంగ,పెద్దసంఖ్యలోటీడీపీ,జనసేనశ్రేణులు పాల్గొన్నారు.

## వెంకన్న హుండీ ఆదాయం రూ.93 లక్షలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి వారి హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. 28 రోజుల కాలానికి రూ.93,10,393లు, బంగారం 40 గ్రాములు, వెండి కేజీ, పలు దేశాలకు సంబంధించిన కరెన్సీ నోట్లు, క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామి హుండీ రూ.2,36,159 లు సమకూరింది. ఈ లెక్కింపు కార్యక్రమంలో చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఈవోలు నాగమల్లేశ్వరరావు, రాధాకృష్ణ, బి.కిరణ్, నరేంద్ర కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది ఉన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
గురువారం
21 మార్చి 2024


## ఇంటి పన్ను నూరు శాతం వసూలు చేయండి - డీఎల్‌పిఓ



**అల్లవరం, మేజర్ న్యూస్ :** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న అమలాపురం డివిజనల్ పంచాయతీల అధికారి బొజ్జి బాబు మాట్లాడుతూ అల్లవరం మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో మార్చి 31 నాటికి నూరు శాతం ఇంటిపన్ను వసూలు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ త్రాగు నీటి సరఫరా, ఎన్నికల కోడ్ అమలు పై శ్రద్ధ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఈఓఆర్డీ సత్యనారాయణ మూర్తి, కార్యదర్శులు రాజ్ మోహన్, శ్రీనివాస్, వీరబాబు, మృదుల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోసం హెల్ప్ లైన్ సెంటర్

- నిరంతరం పనిచేసేలా ఏర్పాట్లు
- ఆర్వో జె.వెంకటరావు వెల్లడి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** మే 13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి సమస్యలు, సందేహాలు, ఫిర్యాదుల పరిష్కారం కోసం హెల్ప్ లైన్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే. వెంకటరావు తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ నిర్వహణపై బుధవారం ఆయన ఎన్నికల అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 24 గంటలూ పనిచేసే మూడు షిఫ్ట్ లలో 12 మంది ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. సిటీ నియోజకవర్గ పరిధిలో ఏమైనా ఫిర్యాదులు ఉన్నా, సందేహాలు ఉన్నా హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 0884-2349400 కు సమాచారం అందజేయవచ్చు నన్నారు.

### మత్స్యకార కుటుంబాలకు 2007 నుండి ఇప్పటివరకు

# నష్టపరిహారం చెల్లించాలి



- జనసేన మత్స్యకార వికాస విభాగం డిమాండ్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా పరిధిలో ఓఎన్జీసీ కేజీ బేసిన్ 2007 నుండి ఇప్పటివరకు నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని జనసేన మత్స్యకార వికాస విభాగం డిమాండ్ చేసింది. స్థానిక సూర్యారావుపేట ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఈ విషయమై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కోస్తాతీరం వెంబడి ఆయిల్ & నేచురల్ గ్యాస్, ఓ.ఎన్.జి.సి కేజిబేసిన్ మరియు రిలయన్స్, జి.ఎస్.పి.సి పరిధిలో చమురును వెలికి తీస్తున్నారు. 2007 సం.లో పుదుచ్చేరి మాజీ మంత్రి ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమంలో పాల్గొన్న ముమ్మిడివరం, రామచంద్రాపురం, యానాం నియోజకవర్గాలలో ప్రతీ మత్స్యకారులకు 2007 సం.రం నుండి ఇప్పటివరకు నష్టపరిహారం అందజేయడం జరిగిందన్నారు. కేజిబేసిన్ పరిధిలో తుని, పిఠాపురం,కాకినాడరూరల్,కాకినాడసిటీ, అమలాపురం, పి.గన్నవరం, రాజోలు నియోజక వర్గాల గ్రామ మత్స్యకారులకు ఏవిధమైన నష్టపరిహారం ఇవ్వలేదు. ఈ విషయంపై జనసేన పార్టీ మత్స్యకార వికాసవిభాగం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో 2007సం. నుండి ఇప్పటివరకు మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వాలని బాధిత మత్స్యకార కుటుంబాల వారు జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్‌కి కాకినాడ సిటీ ఏటిమొగ మత్స్యకారులు సమావేశంలో విన్నవించుకున్న కారణంగా జనసేన పార్టీ అధినేత ఆదేశాలు మేరకు జనసేన పార్టీ మత్స్యకారుల విభాగం దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మత్స్యకార గ్రామాలను చైతన్య పరిచి ప్రజాసంఘాలను మరియు అన్ని రాజకీయ పార్టీలవారును కలుపుకొని 2007 సం. నుండి 2024 వరకు ఒ.ఎన్.జి.సి మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వాలని పలుచోట్ల సమావేశాలు కార్యక్రమాలు చేసిన మీదట ప్రస్తుతం కాకినాడలో సర్వే జరుగుచున్నదన్నారు. జనవరి నెల నుండి జూలై వరకు జరుగు ఈ సర్వేలో సర్వేసారంశంఈప్రాంతంలో మత్స్యకారులకు వేట ఇబ్బంది కలిగి ఉంటుందా లేదా అనే దానిపై కార్యక్రమం చేయడం జరిగిందని, దీనికి సంబందించి పూర్తి కమిటీ వివరాలు ఒ.ఎన్.జి.సి వారు జిల్లా కలెక్టరువారికి లెటరు పంపడం జరిగింద న్నారు.ఓ.ఎన్.జి.సి కేజిబేసిన్ పరిధిలో చమురు నిక్షేపాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కోట్లాదిరూపాయలు సంపద వస్తున్నా మత్స్యకారులకు కొన్నిప్రాంతాలకు నష్టపరిహారం ఇస్తూ మరికొన్ని ప్రాంతాల వారిని విస్మరించడం వలన మత్స్యకారులు ఆందోళన చెందుతున్నాం న్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేజిబేస్ పరిధిలో మత్స్యకారులు సముద్రపు వేటపై పూర్తిగా ఆధార పడి జీవిస్తున్నారని, సముద్రతీరంలో ఆయిల్ వెలికితీయడం వల్ల మత్స్య సంపద నశించిపోవడంతో పాటు జల, వాయు కాలుష్యం వలన ప్రజలు అనేక రోగాల బారిన పడుతూ జీవనం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మత్స్యకార కుటుంబాలకు, గ్రామాలకు అభివృద్ధి కోసం కృషి చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజాప్రతినిధులు ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు. 2007నుండి ఇప్పటి వరకు ముమ్మిడివరం నియోజకవర్గం, యానాం, కోటిపల్లి ప్రాంత మత్స్యకారులకు చెల్లించిన విధంగానే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో నివసిస్తున్న మిగిలిన గ్రామాలవారికి కూడా నష్టపరిహారాన్ని చెల్లించాలని జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం డిమాండ్ చేస్తోందనన్నారు. అదేవిధంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఓఎన్జీసీ కేజి బేసిన్ ద్వారా వచ్చే సంపదలో 25 శాతం వాటాను మత్స్యకార కుటుంబాలకు నష్టపరిహారంతోపాటు గ్రామాల అభివృద్ధి కోసం చెల్లించాలని, గ్రామాలలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు, ఉపాధి శిక్షణ తరగతులు వంటి సంక్షేమ పథకాలకు ఖర్చు చేయాలని, దీనికి పర్యవేక్షణ అధికారిగా ఐఎఎస్ స్థాయి అధికారిని నియమించాలని జనసేన మత్స్యకార వికాస విభాగం డిమాండ్ చేసింది. కార్యక్రమంలో జనసేన మత్స్యకార వికాస విభాగం అధ్యక్షులు మల్లాడి రాజు, ఛైర్మన్ బొమ్మిడి నాయకర్, కాకినాడ నగర అధ్యక్షులు జి. కళ్యాణ్‌కుమార్, కాకినాడ రూరల్ కమిటీ అధ్యక్షులు మోసా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంకా కొండబాబు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు ఇజ్రాయిల్, సంగాడి ఈశ్వర్, పెమ్మాడి మురళి పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మవార్ల గ్రానైట్ విగ్రహాలకు లక్ష రూపాయలు విరాళం



**శంఖవరం, మేజర్ న్యూస్ :** అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం అన్నవరం, బైపాస్ రోడ్డు మార్గము నందు నూతనంగా నిర్మించిన శ్రీ స్వామివారి ప్రతిరూప ఆలయమునందు ప్రతిష్టించుటకుగాను శ్రీ స్వామి అమ్మవార్ల గ్రానైట్ విగ్రహములను సుమారు లక్ష రూపాయల వ్యయంతో తయారు చేయించుటకు గాను, కాకినాడ ,జేఎన్టీయూ ప్రొఫెసర్ , . శ్రీ మతి లింగంగుంట సుమలత మరియు నిడిగట్ల ఉదయ శంకర్ , కాకినాడ వారు అన్నవరం దేవస్థానం ఈవో కె రామచంద్ర మోహన్ కి డి.డి రూపంలో అందజేశారు.

## పిఠాపురంలో వైసీపీకి ఓట్లు అడిగే హక్కు లేదు

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాల భ్రష్టు పట్టించిన వైసీపీ నాయకులకు వచ్చే ఎన్నికలలో ఓట్లు అడిగే హక్కు లేదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ వర్మ అన్నారు. గొల్లప్రోలులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్మ మాట్లాడుతూ పంటలకు సాగునీరు అందించలేని దుస్థితిలో స్థానిక ప్రజాప్రతి నిధులు ఉన్నారని విమర్శించారు. టిడిపి హాయంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించామని తెలిపారు. 1800 కోట్ల రూపాయలతో తెలుగుదేశం ప్రభుత్వం నిర్మించిన పురుషోత్తమ పట్నం పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం పక్కన పెట్టిందని, పిఠాపురం కు సరఫరా కావలసిన 3 టీఎంసీల నీరు ఏలేరు రిజర్వాయర్ నుండి తాండవకు తరలిపోతున్నా ఎంపీ గీత, ఎమ్మెల్యే దొరబాబు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. ఏలేరు ఆధునీకరణ పేజ్ -2 పనులను నిలిపివేసింది ఎంపీ, ఎమ్మెల్యే లేనని అన్నారు. 2023 వరకు పిఠాపురం నియోజకవర్గానికి ఎటువంటి నిధులు మంజూరు చేయని ఎంపీ గీత ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నందువల్ల ఇటీవల అరకొరగా నిధులు విదిలించారన్నారు. తమ నాయకుడు చంద్రబాబు ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామన్నారు. పవన్ స్థానంలో జనసేన తరపున వేరే ఎవరైనా పోటీ చేస్తే తాము సహకరించేది లేదని టిడిపి అభ్యర్థిగా తాను పోటీలో ఉంటానని వర్మ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, నగర పంచాయతీ చైర్ పర్సన్ శీరం మాణిక్యం, జడ్పీటీసీలు మడికి సన్యాసిరావు, బర్ల అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు ఉలవకాయల దేవేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండారు జన్మదిన వేడుకలు

- వాడపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కోనసీమ తిరుపతి వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల జనసేన పార్టీ అధ్యక్షుడు చేకూరి కృష్ణంరాజు, ముదునూరు సుబ్బరాజు, వాడపల్లి గ్రామ జనసేన అధ్యక్షుడు పైడికొండల నారాయణరావు, లోల్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి పుత్ర సాయిరాం తదితరులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రానున్న రోజుల్లో బండారు శ్రీనివాస్ కు మంచి భవిష్యత్తు ఉండేలా దీవించాలని వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఖండవల్లి శెట్టిబలిజ రామాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామం లో మార్చి 20వ తేదీ బుధవారం శెట్టిబలిజిపేట పోతురాజు గుడి వీధి కొత్త శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్ననిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు మరియు వారి తనయుడు జి వరుణ్ సాయి అనంతరం ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో పెరవలి మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారాం ప్రసాద్ పెరవలి మండలం వైసీపీ పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు ఎంపీటీసీలు, ఖండవల్లి సొసైటి అధ్యక్షులు కుసుమే సూరిబాబు, శెట్టిబలిజ సంఘం సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు, గృహ సారదులు,మండల గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం

-యోగా సాధన చేస్తున్న మహిళలు



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం మండలం పప్పుల వారి పాలెం శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమంలో ఉచిత యోగా శిక్షణ ఇస్తున్న గురూజీ డాక్టర్ జిమ్ యోగా శ్రీనివాస్ .వయసుతో తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ నిత్యం యోగాను అభ్యసించడం ద్వారా శారీరక మానసిక రుగ్మతల బారిన పడకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని యోగా గురూజీ డాక్టర్ జిమ్ యోగా శ్రీనివాస్ అన్నారు.యోగా విద్య జీవన నైపుణ్యం ప్రాణాయమాలు గురించి యోగా శ్రీనివాస్ వివరించారు ప్రతిరోజూ ఒక గంట సమయంలో ప్రణయమాలు ఆసనాలు సూర్యనమస్కారాలు చేస్తే ఒత్తిడి తగ్గి ఊపిరితిత్తులు శ్వాస కు సంబంధించిన వ్యాధుల నుంచి దూరం కావచ్చు అన్నారు. యోగా అనగా మానవులకు దేవుడు ఇచ్చిన వరం ఆ వరాన్ని పొందిన మనం ప్రతిరోజు యోగా సాధన చేస్తే మన ఒంట్లో ఉన్న వ్యాధులను తగ్గించి ఏ వ్యాధి దరికి రానివ్వకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించ వచ్చని అన్నారు .యోగాసనాలు చేస్తే మన ఒంట్లో బ్లడ్ సర్కులేషన్ బాగా అయ్యి కీళ్ల నొప్పులు బీపీ షుగర్ మలబద్ధకం గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, గుండెకి సంబంధించిన వ్యాధులు కిడ్నీకి సంబంధించిన వ్యాధులు మన బాడీలో ఉన్న అవయవాలకు ఏ వ్యాధి దరికి రాకుండా కాపాడే దే యోగా అన్నారు.స్త్రీలకు మంత్లీ ప్రాబ్లమ్స్ నుంచి వచ్చే ఇబ్బందుల నుంచి తొలగించేదే యోగా అని ఆయన తెలిపారు.

## మద్దిపాటి అభ్యర్థిత్వంపై మంటలు..!

- నల్లజర్ల వేదికగా వెంకటరాజు వ్యతిరేక వర్గం ఆందోళన
- మద్దిపాటికి సహకరించేది లేదని స్పష్టం
- అధిష్టానం పునరాలోచించుకోకపోతే బరిలోకి రెబల్ అభ్యర్థి
- మూడు, నాలుగు రోజుల్లో భారీ ఎత్తున సమావేశమై కార్యచరణ ప్రకటిస్తాం



**గోపాలపురం, మేజర్ న్యూస్ :** గోపాలపురం తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థిత్వంపై మంటలు చెలరేగుతున్నాయి. దాదాపు ఏడాదిన్నర క్రితమే తెదేపా కేంద్ర కార్యాలయంలో పనిచేస్తున్న మద్దిపాటి వెంకటరాజును గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా చంద్రబాబు నియమించారు. అప్పటి నుంచి గోపాలపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేతలు రెండు వర్గాలుగా చీలిపోయారు. ఇందులో మద్దిపాటి వర్గం ఒకటి అయితే జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు వర్గం మరికొందరు. అయితే ఇటీవల అధికారికంగా చంద్రబాబు మద్దిపాటిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. కొద్ది రోజులు నిమ్మళంగా ఉన్న వ్యతిరేక శ్రేణులు.. అంతా నిమ్మళమైందని భావించిన వేళ బుధవారం నల్లజర్లలో 'మద్దిపాటు మాకు వద్దంటూ వేరే వ్యక్తి ముద్దంటూ' ఆయన వ్యతిరేఖ వర్గం పెద్దఎత్తున గళమెత్తింది. నల్లజర్లలోని ప్రియాంక కల్యాణ మండపానికి వందల సంఖ్యలో చేరుకున్న శ్రేణులు మద్దిపాటికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముళ్లపూడి బాపిరాజు ప్రత్యక్షంగా ఈ కార్యక్రమానికి హాజరు కాకపోయినా తెరవెనుక నుండి నడిపించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా హాజరైన నాయకుల్లో సుంకర దుర్గారావు మాట్లాడుతూ మద్దిపాటి వెంకటరాజును ఇన్‌ఛార్జిగా ప్రకటించిన నాటి నుంచి ఆ వ్యక్తి వద్దని పోరాటం చేస్తున్నామని అనేక సార్లు అధిష్టానం దృష్టికి కూడా తీసుకువెళ్లామని తెలిపారు. నియోజకవర్గంలో ఎంతో మంది సీనియర్ నాయకులు ఉన్నా అధిష్టానం తమను ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారని.. తర్వాత ఏకంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించేశారని ఆరోపించారు. తెదేపా నాయకులనే సమన్వయం చేసుకోని ఈ వెంకటరాజు జనసేన, భాజపా నాయకులను, కార్యకర్తలను ఎలా సమన్వయం చేసుకుంటారని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇప్పటికైనా పార్టీ పునరాలోచించుకోకపోతే ఎట్టిపరిస్థితుల్లోనూ మద్దిపాటికి మద్దతు తెలిపేది లేదని స్పష్టం చేశారు. అభ్యర్థిని మార్చే విషయంలో అధిష్టానం నిర్ణయం తీసుకోకపోతే మూడు నాలుగు రోజుల్లో భారీ సమావేశం నిర్వహించి అవసరం అయితే తెదేపా రెబల్ అభ్యర్థిని కూడా బరిలోకి దించుతామని హెచ్చరించారు. ఏలేటి సత్యనారాయణ మాట్లాడుతూ తాను అనేక మార్లు నల్లజర్ల మండల పార్టీ అధ్యక్షుడిగా పనిచేశానని ఇప్పటీ తమను సమన్వయం చేసుకోలేదని ఆరోపించారు. తమనే సమన్వయం చేసుకోలేని వ్యక్తి కార్యకర్తలను ఎలా సమన్వయం చేసుకుంటారని ప్రశ్నించారు. అభ్యర్థిని మార్చకపోతే 10 లేదా 15 కోట్లు ఖర్చుచేసి అయినా స్వతంత్ర అభ్యర్థిని బరిలో నిలబెట్టి గెలిపిస్తామని స్పష్టం చేశారు. మరికొంత మంది నేతలు మాట్లాడుతూ మద్దిపాటి వెంకటరాజుకు ఎవరిని సమన్వయం చేసుకుని వెళ్లే మనసు లేదని ఆరోపించారు. అభ్యర్థిని ప్రకటించడం ముఖ్యం కాదని..ఆ అభ్యర్థి గెలవాలంటే తమ సహకారం ఉండాలని అన్నారు. అవేమీ చూసుకోకుండా అధిష్టానం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. ఇన్‌ఛార్జిగా ప్రకటించి దాదాపు ఏడాదిన్నర అవుతున్నా ఎవరినీ సమన్వయం చేసుకోకుండా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా మించిపోయింది లేదని.. చంద్రబాబు సరైన నిర్ణయం తీసుకుని అభ్యర్థి మార్పు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తమ అగ్రహం ఎలా ఉంటుందో చూపిస్తామని హెచ్చరించారు. కావాలని మద్దిపాటిని ఓడిరచి తీరుతామని హెచ్చరిక జారీచేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేసిబిఎస్ ద్వారా మరిన్ని మెరుగైన సేవలు

- అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి
- 2024-25 బడ్జెట్ ఆమోదం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ది కాకినాడ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ (కేసిబిఎస్) అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. స్థానిక సూర్య కళామందిరం ఆవరణలోని కె.వి.ఆర్.కె ఆడిటోరియంలో బుధవారం కేసిబిఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత సమావేశాన్ని అధ్యక్షుడు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి తో పాటు డైరెక్టర్లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మేనేజర్ చీమలకొండ గంగాధరం అతిధులను వేదికపైకి ఆహ్వానించి 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆడిటర్ పి.సుబ్రహ్మణ్యం సభ్యుల ఇన్‌కమ్ టాక్స్ సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కోసూరి మాట్లాడుతూ సభ్యుల ఆదరాభిమానాలతో ఇటీవలే శతాబ్ది ఉత్సవాలను ఏడాది పాటు వేడుకగా జరుపుకున్నామన్నారు. ప్రతి నెల వైద్య శిబిరాలు, మెడికల్ క్యాంపులు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే కేసిబిఎస్ ప్రధాన లక్ష్మన్నారు. సంస్థ సభ్యులకు ట్రస్ట్ హాస్పిటల్ తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిందని వెల్లడించారు.సంస్థ ఉపాధ్యక్షులు రెడ్డి వీర రాజేంద్రకుమార్ మాట్లాడుతూ కేసిబిఎస్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి మరింత అంకితభావంతో పనిచేసి సంస్థ పురోగతికి పాటుపడాలని కోరారు. సమావేశంలో కేసిబిఎస్ ప్రధాన కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు కోసూరి లక్ష్మీ ప్రసాద్ లావణ్య, ముత్తా మధు, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, ముమ్మిడి వెంకటరమణ పెద్ద సంఖ్యలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## 42 రోజులు సమ్మె చేసి హక్కులు సాధించుకున్నాం

-అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మ



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** 42రోజులు సమ్మె చేసి (ఐక్య పోరాటాలు) హక్కులు సాధించుకున్నామని, అంగన్వాడీ యూనియన్,సి.ఐ.టి.యు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి,కె సబ్బరావమ్మ స్పష్టంచేశారు.బుధవారం, మండల కేంద్రంలోని రేఖపల్లి గ్రామం, అల్లూరి సీతారామరాజు జిల్లా,అంగన్వాడీ మండల కార్యదర్శి,ఎం రాజేశ్వరి,అధ్యక్షతన సమావేశంఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగాకెసుబ్బరావమ్మ,పాల్గొని మాట్లాడుతూఈనాలుగు సంవత్సరాలుగాఎన్నో పోరాటాలు సమ్మెలు చేసిన పట్టించు కోనటువంటి ప్రభుత్వం,ఎప్పుడైతే రాష్ట్రవ్యాప్తంగా నలభై రెండు రోజులునిరావాదిక సమ్మెచేసి విజయవంతం చేయడంవల్లే ఈరోజు మనకు న్యాయంగా దక్కవలసిన 11 హక్కుల్ని మనం సాధించుకున్నామని ఆమెతెలిపారు. ఈసమ్మె జరిగేటువంటి సమయంలోఎన్నోవిధాలుగా ఈ ప్రభుత్వం అడ్డంకులు కల్పించినా వాటిని సైతం లెక్కచేయకుండా ఉద్యోగా తీసేస్తామని బెదిరించిన అంగన్వాడీ సెంటర్లను తాళాలు బద్దలు కొట్టి, సచివాలయాలకు అప్పజెప్పినా!ఎదురొడ్డి పోరాడిన చరిత్ర మనదని ఆమె అన్నారు. ఇప్పుడు దక్కినటువంటి 11హక్కులకోసం పూర్తిగా వివరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈదక్కించుకున్నటువంటి హక్కులు రాబోవు కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల భవిష్యత్తుకుఎంతోఉపయోగపడుతుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్,అంగన్వాడీ జిల్లా కార్యదర్శి నిర్మల, జిల్లాకోశాధికారి రామలక్ష్మి, సి.ఐ.టి.యు,జిల్లాసహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ, సి.ఐ.టి.యు, జిల్లా ఉపాధ్యక్షురాలు రంగమ్మ , కూనవరం ప్రాజెక్ట్ సెక్రటరీ అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్లు, కనకమహాలక్ష్మి, నాయకులు తదితరులుపాల్గొన్నారు.

### కాకరపర్రు రజకుల రామాలయం విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు



**పెరవలి,మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కాకరపర్రు గ్రామం లో మార్చి 20వ తేదీ బుధవారం రజకుల రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు మరియు వారి తనయుడు జి వరుణ్ సాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఒకేరోజు రెండు రామాలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొనటం తన పూర్వజన్మ సుకృతం అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు తో పాటు కాకరపర్రు గ్రామ సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్ ప్రముఖ న్యాయవాది వేదుల వెంకట్ వైసీపీ నాయకులు చర్ల శ్రీరామచంద్రమూర్తి అంజి ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ వైఎస్సార్సీపీ పెరవలి మండల పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణమండల జే సి ఎస్ ఇంఛార్జి రామడుగుల సూర్యనారాయణ,గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు,సచివాలయం కన్వీనర్లు మరియు గ్రామ రజక సంఘం సభ్యులు, మండల గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


### భూమిని చేపల చెరువుగా మార్చుకొని చేపలు పెంచుకొను హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన (2వ పిలుపు)

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, పెదపూడి గ్రామములో వేంచేసియున్న **శ్రీ సోమేశ్వర స్వామివారి** దేవస్థానము యొక్క ఈ దిగువ తెలిపిన భూములను హెచ్చుపాటదారు తన స్వంత ఖర్చుతో చేపల చెరువులుగా మార్చుకొని మొదటి సం။రం శిస్తుపై 4వ సం။రం నుండి 10% పెంచి సొమ్ము చెల్లించు పద్ధతిపై భూమిని శ్రీ తనిఖీదారువారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, కాకినాడ వారి సమక్షములో 5 సం.లు కాలమునకు అనగా భూమి అప్పగించిన తేదీ నుండి **ది.02-04-2024 ఉదయం 10 గం.లకు** శ్రీ స్వామివారి దేవాలయం వద్ద ఈ క్రింది పట్టిక ప్రకారం కౌలుహక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు పాల్గొను కోరడమైనది.

| వ. నెం. | భూమి గల గ్రామం మరియు మండలం | భూమి స.నెం. | భూమి పరిమితి య.సెం. | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1. | పెదపూడి గ్రామం, పెదపూడి మండలం | 62 | య.6.14ట్లు | 1,50,000/- |

**వేలంపాట ముఖ్య షరతులు :**

1) ఈ వేలంపాట దేవాదాయ చట్టం 30/87 మరియు జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 426 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) డిపార్టుమెంటు తేది.09-11-2015 మరియు జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 866 తేది.8-8-2003 నందలి రూల్స్ ప్రకారం దేవాదాయశాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి దేవాదాయశాఖ అధికారులచే నిర్వహించబడును. మరియు సదరు టెండర్ కమ్ వేలం నందు హిందువులు మాత్రమే పాల్గొనవలెను.
2) హెచ్చు పాటదారు పాట పూర్తి అయిన వెంటనే ఒక సం။రం శిస్తు మొత్తం దేవస్థానం వారికి చెల్లించు నిర్ణయం. మరియు చెరువులు మార్పు గురించి ఇతర శాఖలు యొక్క అనుమతులు హెచ్చు పాటదారు తన స్వంత ఖర్చుతో తెచ్చుకొని భూమిలో ప్రవేశించు నిర్ణయం.
3) టెండరు ఫారమ్‌లు దేవాలయ కార్యాలయంలో లభించును.
4) మిగిలిన పాట షరతులు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

పెదపూడి,
ది.20-03-2024
సెల్ నెం. : 9441209704, 7382577045
వి.సత్యనారాయణ
కార్యనిర్వాహణాధికారి

సూర్య
తూర్పుగోదావరి
గురువారం
21 మార్చి 2024


# ఇద్దరు దేవాదాయ ఉద్యోగుల సస్పెండ్



కాకినాడ, మేజర్ న్యూస్ : దేవాదాయశాఖకు చెందిన తుని గాంధీ సత్రంకు సంబంధించి లీజుదారులు చెల్లించిన సొమ్ములు పక్కదారి పట్టాయి. కొందరు వాటిని దుర్వినియోగం చేశారు. దీనిపై తూర్పుగోదావరి జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ సోమరాజును విచారణ అధికారిగా నియమించారు. ఆయన విచారణ జరిపారు. మధ్యంతర నివేదిక ఇచ్చారు. అయితే ఈ నివేదిక బుట్ట దాఖలు అయిందంటూ సూర్య దినపత్రికలో ప్రముఖంగా వార్త ప్రచురితమైంది. మొత్తం మీద ఇద్దరు ఉద్యోగులను సస్పెండ్ చేశారు. ఈ సత్రంలో పనిచేసిన గుమస్తా కిరణ్, అటెండర్ సత్యనారాయణలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో కీలకపాత్ర వహించిన ఇద్దరు అధికారులను తప్పించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కిందిస్థాయి సిబ్బందిని బలిచ్చారు. ఉన్నతాధికారులను తప్పించారు. ఇక్కడ కూడా లక్షలు చేతులు మారాయి అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# వేసవిలో ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి - ఎంపిడిఓ



అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నందున కూలీలు పని చేసే ప్రదేశాల్లో వారికి నీడ, త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ఎల్ పాకెట్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని, బాగా వృద్ధులు, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిని ఎండలో పని చేయించరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఏపిఓ శ్రీను బాబు, టిఏ అనిల్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తారు

-అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఆ పరిధిలోనే ఉండాలి
-ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
-ఎన్నికల ప్రచారానికి, ర్యాలీలకు ప్రదర్శనలకు అనుమతులు తప్పనిసరి
-ఎన్నికల అధికారి కలెక్టర్ డా.మాధవీలత

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : సార్వత్రికఎన్నికలు దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ను (ఎన్నికల ప్రవర్తనా నియమావళి) అనుసరించి ప్రవర్తించాల్సి ఉంటుందని, ఎవరైనా ఉల్లంఘిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ 2024సాధారణఎన్నికలను పురస్కరించుకొని ఈనెల 16వ తేదీన నోటిఫికేషన్ విడుదల అయినందున ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఎన్నికల నియమావళిని, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన మేరకు అనుమతులను తీసుకోవాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి అధికారులు, రాజకీయ నాయకులు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తారన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయడానికి అన్నిరకాల చర్యలు తీసుకున్నామని అన్నారు.




రాజకీయ ప్రతినిధులు గాని, ఎవరైనా పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్స్, హోమ్ టు హోమ్ ప్రచారం, సమావేశాలు, సభలు, వాహనాల ద్వారా ప్రచారం క్యాంపైన్ వంటివి నిర్వహణకు సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనుమతి తీసుకోవాలన్నారు. అధికారులు ఎవరూ పొలిటికల్ పార్టీలతో అనుసంధానం ఉండరాదని, వారు నిర్వహించే సమావేశాలకు హాజరు కాకూడదన్నారు. ఎన్నికల నియమాలను ఉల్లంఘించి అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లు, రేడియో, సోషల్ మీడియా, బల్క్ ఎస్ఎంఎస్, డిజిటల్ బోర్డుల్లో ప్రకటనలు ఇవ్వాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఆటోలు, బస్సులు తదితర ప్రజా రవాణా వాహనాల్లో కూడా అనుమతి లేకుండా రాజకీయ పార్టీల స్టిక్కర్లు, బ్యానర్లు పెట్టకూడదని స్పష్టం చేశారు. పేపర్లలో ప్రకటనలు ఇవ్వడానికి ముందస్తు అనుమతి అక్కరలేదని, పెయిడ్ న్యూస్ను అభ్యర్థుల ఖాతాలో ఖర్చుగా రాయడం జరుగుతుందని వివరించారు. మైకులు, ప్రచార వాహనాలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు, అభ్యర్థుల ప్రచారానికి ముందస్తు అనుమతిని వివిధ స్థాయిల్లో తీసుకోవాలని చెప్పారు. సింగిల్ విండో విధానంలో, రిటర్నింగ్ అధికారుల ద్వారా అన్ని రకాల అనుమతులు మంజూరు చేయడం జరుగు తుందని చెప్పారు. వీటన్నింటి వరకు సువిధ యాప్ ద్వారా అనుమతులకు ధరఖాస్తు చేయాలని కోరారు. ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులు కొనసాగుతాయని, కొత్తగా పనులు మంజూరు చేయడం జరగదని అన్నారు. జిల్లాలో మొత్తం 1577 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, అన్ని వసతులను కల్పించి సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో తొలగింపులు, మార్పులు ఉండవని, వాటికోసం వచ్చే ధరఖాస్తులను పరిశీలించడం జరగదని చెప్పారు. జాబితాలో కొత్తగా పేర్లు చేర్చడానికి ఫారం 6 ద్వారా 18 నుంచి 21 ఏళ్ల మధ్య ఉన్న వారికి, ఫారం – 8 ద్వారా ఒక చోట నుంచి మరో చోటకి ఓటు బదిలీకి మాత్రం అవకాశం ఉందని మాధవీలత అన్నారు.

# దళితవర్గ ప్రతినిధిగా ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

-దళిత నాయకుడు బొంతా



కొవ్వూరు, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో దళిత వర్గ ప్రతినిధిగా, మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న బొంత శ్యాం రవి ప్రకాష్ దళిత వర్గాల హక్కులపై పోరాటం చేస్తున్నారు. అయన ప్రస్తుతం రాజకీయాల వైపు ద్రుష్టి సారించి నట్టు తెలుస్తుంది. స్నేహితులు, ప్రజల మద్దతుతో తానూ రాబోవు ఎన్నికల్లో కొవ్వూరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బారిలో ఉంటానని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక దళిత ఉద్యమాలలో పాల్గొనడం బాధితులకు అండగా ఉంటూ ప్రజలలో తనదైన ముద్ర వేసుకున్నారు. స్థానికత ఆత్మగౌరవంతో ముందుకు వెళ్తానని విజయం తన వైపు ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే కొవ్వూరును ప్రపంచ పటంలో గుర్తింపు తెస్తానని అంటున్నారు. కులమతాలకు అతీతంగా , స్వకామైన పాలన తెస్తానని, ఎమ్మెల్యే గా గెలిపిస్తే అవినీతి రహిత కొవ్వూరు గా తీర్చి దిద్దడమే ద్వేయంగా ముందుకు సాగుతానని అంటున్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు ఎవరికీ మద్దతు తెలుపుతారో వేచి చూడాలి.

## కార్యదీక్ష పట్టుదల ప్రతీ కార్యకర్తలో ఉండాలి..


-సి.పి.ఎం.పార్టీ



వి.ఆర్.పురం,మేజర్న్యూస్: కమ్యూనిస్టు కార్యకర్తలుకు, కార్యదీక్ష, పట్టుదల కలిగి ఉండాలని,సి.పి.ఎం.పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బుధవారం వరరామచంద్రాపురం, మండల పరిధిలోని చొక్కనపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి, సి.పి.ఎం,పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.కలిసి కట్టుగా పోరాడితే ఫలితాలు మనకు అనుకూలంగా వుండే అవకాశాలు ఉన్నాయని,ఆయన అన్నారు.అవినీతిలేని పాలన కోసం,ఉమ్మడిగా పోరాడుదామని కార్యకర్తలకు సూచించారు.మన నిజాయితీ,మనకు ఆయుదమని కలిసి పనిచేసి సత్తాసాటుదామని ఆయన అన్నారు.విశ్వాసంతో ముందుకు వెళ్తే విజయం ముంగిట నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఈముఖ్యకార్యకర్తలు సమావేశంలోసీనియర్ నాయకులు పంకు సత్తిబాబు,సర్పంచ్ పులి సంతోష్ కుమార్,సీనియర్ నాయకులు కమ్మచిచ్చు సత్యనారాయణ(సత్తిబాబు)సోడి మల్లయ్య, చీరపు తాతబాబు,చల్లా హాజరత్,లక్ష్మణ్ రావు,పులి సీతమ్మ,తదితరులు హాజరయ్యారు.

## ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పకుండా అమలు..

-తహశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్
సయ్యద్ మౌలానా ఫాజిల్



వి.ఆర్.పురం, మేజర్న్యూస్ :ఎన్నికలకమీషన్నియమ నిబంధనలను తప్పకుండాపాటించి తీరుతామని వరరామచంద్రాపురం, మండల తహసీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. బుధవారం,విడుదలచేసిన "ప్రెస్ నోట్''వివరాలుప్రకారంచిన్నమట్టపల్లి,వెంకటేశ్వర్లు,పెద్ద మట్టపల్లి, ఆర్.వి.వి.రామారావు, రేఖపల్లి, శివ ప్రసాద్,రాజపేట బొంతు శ్రీనివాస్, వడ్డిగూడెం ,ఎం.వి.స్వరూప్ రెడ్డి,రామవరం,ఎస్.తాతా రావు,మొనకనపల్లి,ఆచంట వీరవెంకట రమణ,జీడిగుప్ప ,పి.వెంకటేశ్వర్లును ఆయా పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా వాలిపోస్టార్స్,హొర్డింగులు, రాజకీయ నాయకుల ఫొటోలు,విగ్రహాలు,గోడలమీద రాతలు,చూసే బాధ్యత మా సిబ్బంది తీసుకున్నారని నిబంధనలు తప్పకుండా పాటిస్తామని, ఆయన తెలిపారు. ఈ పంచాయతీ పరిధిలో నిఘా విభాగం ఉంటుందని ఎవరైనాఅతిక్రమిస్తేచర్యలుతప్పవని హెచ్చరించారు.ఈ నియమ నిబంధనలను ఎప్పటికప్పుడు మండలఎం.పి.డి.ఓ, (ఎం.సి.సి,టీమ్స్),మోడల్ కండాక్ట కోడ్, తదితరులు పర్యవేక్షణలో ఉంటుందని వివరించారు.

## చుక్కల జింక మృతదేహం దహనం-

ఎఫ్ఆర్ఓ సయ్యద్ షహేన్నా




రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని సూరంపాలెం గ్రామ శివారులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన చుక్కల జింక మృతదేహం పోస్టుమార్టం అనంతరం సమీపంలో అటవీ ప్రాంతంలో దహనం చేశారు. ఎఫ్ ఆర్ వో షహేన్నా తెలిపిన వివరాలు ప్రకారం సూరంపాలెం గ్రామంలో చుక్కల జింక మృతి చెందినట్లు మంగళవారం సాయంత్రం వారికి సమాచారం వచ్చిందని సిబ్బంది హుటాహుటిన వెళ్లేసరికి చుక్కల జింక విగత జీవిగా కనబడిందని మూడు రోజుల క్రితం మృతి చెంది దుర్వాసన వచ్చినట్లు తెలిపారు. బుధవారం స్థానిక పశువైద్యాధికారి తరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మృతిచెందిన జింకకు పోస్టుమార్టం నిర్వహించి దహనం చేసినట్లు ఎఫ్ ఆర్ వో షహేన్నా తెలిపారు. ఎఫ్ ఎస్ ఓ రాము, ఎఫ్ బి వో లు సూర్య ప్రసాద్, ఆనంద్ బాబు, బేస్ క్యాంప్ సిబ్బంది కృష్ణ లోవరాజు తదితరులు ఉన్నారు.

# బంగారం చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ర్యాలీ గ్రామంలో ఈ నెల 12న ఇంట్లో ఎవరూ లేని సమయంలో బంగారు నగలు చోరీ చేసిన కేసులో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ర్యాలి గ్రామానికి చెందిన మిద్దె భాగ్యలక్ష్మి ఈ నెల12 న ఇంట్లో లేని సమయంలో దుండగులు చొరబడి బంగారు వస్తువులు చోరీ చేశారని ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు అదే గ్రామానికి చెందిన వెంకటాపు పల్లపురాజు ని అరెస్ట్ చేసినట్లు ముద్దాయి వద్ద నుంచి రూ.2 లక్షలు విలువ చేసే 32 గ్రాములు బంగారు వస్తువులు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

## ఎన్నికల నిర్వహణపై ఆన్లైన్ శిక్షణ




కాకినాడ, మేజర్ న్యూస్ : త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాష్ట్రాలకు చెందిన ఎన్నికల అధికారులకు బుధవారం ఆన్లైన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో జమ్మూ కాశ్మీర్, లడక్, కేరళ, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ కు చెందిన ఎన్నికల అధికారులు హాజరయ్యారు. కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు తోపాటు పలువురు అధికారులు కాకినాడ నుంచి ఆన్లైన్ శిక్షణకు హాజరయ్యారు. నామినేషన్ల అర్హత, అనర్హత, నామినేషన్ల దాఖలు, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్ రోజున చేయాల్సిన ఏర్పాట్లు, మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్లు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో రిటర్నింగ్ అధికారి జే.వెంకటరావు తోపాటు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కు సంబంధించిన వివిధ బృందాల అధికారులు పి.సత్య కుమారి, ఎం.ఏసుబాబు, హరిదాసు, నాగశాస్త్రులు, దొర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సిపి పార్టీ నుండి జనసేన లోకి చేరికలు



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : కాకినాడ రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం రమణయ్య పేట పాత గైగోలుపాడు ప్రాంతానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు పిల్లి వినయ్ అధ్వర్యంలో సుమారు 100 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీ ఆశయాలకు ఆకర్షితులై కాకినాడ రూరల్ నియోజకవర్గం వలసపాకల గంగరాజు నగర్, రోడ్ నెం 1లో గల జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన–టీడీపి–బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో వాసంసెట్టి శ్రీనివాస్, మెడిసెట్టి శ్రీనివాస్, గుత్తుల మణికంఠ, కోట వెంకటరమణ, వాసంశెట్టి వివేక్, వాసంశెట్టి సతీష్, గుబ్బల రమణ, సవరపు పండు, కేత కమల, వాసంశెట్టి వెంకటరావు, పెంకె తేజ తదితరులు బుధవారం జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ నానాజీ పార్టీ కండువా వేసి జనసేన పార్టీలో సాదరంగా ఆహ్వానం పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, పాలిక రామ్మోహన్, పాలిక నాగరాజు, వాశంసెట్టి మురళి, పాలిక వి.వి.సత్యనారాయణ, పాలిక భాస్కర్, జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 22న విద్యుత్ వినియోగదారుల క్యాంపు కోర్ట్

కొవ్వూరు,మేజర్న్యూస్ : కొవ్వూరు ఏ.పీ.ఈ.పీ.డీ.సీ.ఎల్. సబ్ డివిజన్ కార్యాలయంలో ఈనెల 22న విద్యుత్ వినియోగదారుల క్యాంపు కోర్ట్ ( సమస్యల పరిష్కార వేదిక) నిర్వహిస్తున్నట్లు ఏపీ.ఈ.పీ.డీ.సీ.ఎల్ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్ బి.వీరభద్రరావు తెలిపారు.

ఈ కార్యక్రమం సి.జి.ఆర్.ఎఫ్. చైర్మన్, రిటైర్డ్ న్యాయమూర్తి బి. సత్యనారాయణ అధ్యక్షతన ఉదయం11 గంటలకు జరుగుతుందని, కావున ఈ కార్యక్రమంలోవిద్యుత్ వినియోగ దారులు పాల్గొని వారి యొక్క సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వినియోగదారులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎన్నికల విధుల్లో అధికారులకు సహకరించాలి

- సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్



రంపచోడవరం, మేజర్ న్యూస్ : త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు సక్రమంగా జరిగే విధంగా రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు సహకరించాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలు నిర్వహణపై సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజన్ పరిధిలో మొత్తం 11 మండలాలలో 399 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా 59 మంది సెక్టర్ అధికారులను రూట్ అధికారులుగా నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు రంపచోడవరం గిరిజన సంక్షేమశాఖ బాలుర వసతి గృహం హాలులో పటిష్టమైన భద్రతతో స్ట్రాంగ్ రూము ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్ రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల పోలింగ్ అనంతరం రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కాలేజీలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయుటకు ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని ఆయన తెలిపారు. మార్చి 13వ తేదీ నుండి మార్చి 19వ తేదీ వరకు ఫారం 6లు 203, ఫారం–7లు 41, ఫారం–8 లు 173 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికలకు అన్ని చోట్ల ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అలాగే నియోజకవర్గం పరిధిలో అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పి. శ్రీనివాసరావు, యస్.బొజ్జిరెడ్డి, పి.అనంత మోహన్, చుక్కా సంతోష్ కుమార్, పి.కృష్ణారెడ్డి, శ్రీరామ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ యన్.వి.వి. సత్యనారాయణ, సుబ్బారావు, సీనియర్ అసిస్టెంట్లు టి. లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బండారు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

- ఆంధుల ఆశ్రమంలో కేక్ కటింగ్ నిర్వహించి పండ్లు నిత్యావసర సరుకులు అందజేత



రావులపాలెం, మేజర్ న్యూస్ : బుధవారం నాడు జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన అభిమానులు జనసేన పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జనసేన పార్టీ రావులపాలెం మండల అధ్యక్షులు తోటస్వామి ఆధ్వర్యంలో ఆంధుల హాస్టల్స్ నందు శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుభోదయ ఆంధుల హాస్టల్, బ్రైట్ లైట్ ఆంధుల దివ్యాంగుల ఆశ్రమంలో జనసేన కార్యకర్తలు, వీరమహిళలు మధ్య ఆంధుల చేత కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకల్ని నిర్వహించారు అనంతరం ఆశ్రమంలోవారికి పండ్లు నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి రాంమోహన్రావు (రాము). అంబటి కిషోర్, నంబు రవికుమార్, గీదా వెంకటేష్, నంబు నాగు, గుర్రాల సతీష్, అంబటి మణికంఠ, ఉప్పులూరి సురేంద్ర, గంధం వెంకటేష్, గుర్రాల మోహన్, నరాలశెట్టి అరుణ, వంశీబెన్, రామదేవి, కోట వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్కు

### తెదేపా శ్రేణులను పరిచయం చేసిన తెదేపా ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు



పెరవలి,మేజర్న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో మార్చి 20వ తేదీ బుధవారం తెదేపా నిడదవోలు ఇన్ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు కానూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలకు,అభిమానులకు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన, భారతీయ జనతా పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి కందుల దుర్గేష్ ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి బురుగుపల్లి శేషారావు మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ ఉమ్మడిగా కలిసి 3 పార్టీల నాయకులు గ్రామం లో సమన్వయం చేసుకుని కందుల దుర్గేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గ అభ్యర్థి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు నియోజకవర్గం లో పెరవలి మండలంలో నాయకులందరూ చక్కటి సమన్వయంతో తనకు స్వాగతం పలుకుతున్నారని ఎన్నికల అయ్యే వరకు ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరవలి మండల తెదేపా పార్టీ అధ్యక్షుడు అధికాల కృష్ణమ్మ జనసేన పెరవలి మండల పార్టీ అధ్యక్షులు పిప్పర రవి కానూరు గ్రామ తెదేపా అధ్యక్షులు ముళ్ళపూడి రాజేంద్రప్రసాద్ కానూరు ఎంపిటిసి కోలా పార్వతి సీతయ్య నాయుడు తెదేపా నాయకులు వాకలపూడి వీర్రాజు మున్సబ్ అనపర్తి శ్రీరామచంద్రమూర్తి కొమ్మిశెట్టి కృష్ణారావు బూరుగుపల్లి రాజు పెరవల్ మండల జనసైనికులు నాయకులు తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడల్ ఈవిఎమ్ పనితీరును పరిశీలించిన కలెక్టర్

-సువిధా హెల్ప్ డెస్క్ కేంద్రం సందర్శన



రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందనీ జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత తెలిపారు.

బుధవారము ఉదయం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సువిధా హెల్ప్ డెస్క్, నమూనా ఈ వి ఎమ్ పనితీరును పరిశీలించి, అక్కడ నిర్వహిస్తున్న కార్యకలపై సమాచారాన్ని తెలుసు కోవడం జరిగింది. తొలుత కలెక్టర్ మాధవీలత సువిధా కేంద్రానికి వొచ్చి అక్కడ రాజకీయ పార్టీలకు, పోటిలో ఉండే అభ్యర్థులకు అందచేసే సేవలు, యాప్ లో అనుమతిని ఏవిధంగా అప్లోడ్ చెయ్యాలి, అందుకు అనుగుణంగా చేస్తున్న సూచనలపై డ్యూటీలో ఉన్న సిబ్బంది నుంచీ సమాచారం తెలుసుకున్నారు. సువిధా యాప్ లో డేటా ఎంట్రీ నమోదు చేయడం, తదుపరి దరఖాస్తు స్వీకరణ, అందచెయ్యవలసిన ధృవ పత్రాలు, నామినేషన్లను దాఖలు చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతోందనీ అన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన నమూనా ఈ వి ఎమ్ కేంద్రాన్ని సందర్శించిన ఓటర్ల కు , ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడం ఎలా, ఓటు వేసిన తదుపరి వి వి ప్యాడ్ లో ఎవరికీ ఓటు వేసామో తెలుసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతోందనీ అన్నారు. ఈ వి ఎమ్ పరికరం పై మరింత ఎక్కువగా ఓటర్లకు అవగాహన కల్పించడం, ఓటింగు శాతం పెరగడం ఇటువంటి మోడల్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు ఉన్నారు.

# డిజిటల్ భారత్పై ప్రచారం




అల్లవరం, మేజర్ న్యూస్ : స్థానిక బోనం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపులో మూడవరోజు ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు బెండమూర్లంక శివారు ప్రాంతమైన అరగట్లపల్లి గ్రామంలో డిజిటల్ భారత్ పై ప్రచారం నిర్వహించారు. కొమరగిరిపట్నం భారతీయ స్టేట్ బ్యాంకు నిర్వహణ అధికారి ఎస్ గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రజలకు డిజిటల్ చెల్లింపుల యొక్క ప్రయోజనాలు, సాధారణ డిజిటల్ చెల్లింపులైన ఫోన్ పే, గూగుల్ పే, భీమ్, యోనో వంటి సురక్షిత పద్ధతులు, డిజిటల్ ఎక్స్పోజర్ వంటి విషయాలపై డోర్ టు డోర్ అవగాహన కల్పించారు. అలాగే ఆన్లైన్లో వచ్చే అనేక సమస్యలకు పరిష్కారాలపై ముఖ్యంగా వెబ్సైట్ల యొక్క మోసాల నుంచి, ఆన్లైన్ మోసాల నుంచి జాగ్రత్తగా ఉండటం, బలమైన పాస్వర్డ్లతో ప్రాథమిక భద్రతా చర్యలు పాటించడం వంటి అనేక పరిష్కార మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ జనార్దన రావు, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి సలాది తాతయ్య నాయుడు, సిహెచ్ శివన్నారాయణ, డాక్టర్ ఎస్. శ్రీకాంత్, డా. బిఎస్ఎన్ మూర్తి, డాక్టర్ ఆకుల ప్రవీణ్, బి శ్రీనివాస్, ఎ. దుర్గామాధురి, విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.